మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 161
పేజీలు : 3

మంగళవారం 06 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook


## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు చంద్రబాబు కౌంటర్



**టి మీడియా, జనవరి 5 ,**
**అమరావతి బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం మళ్ళీ ముదిరింది. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీ ప్రాజెక్టులు, ఉమ్మడి అంశాలపై చేసిన ఘాటు వ్యాఖ్యలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతే ధీటుగా కౌంటర్ ఇచ్చారు. విద్వేషాలు పెంచడం సులభం, కానీ సయోధ్యతో సమస్యలు పరిష్కరించుకోవడమే నిజమైన నాయకత్వం అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి విమర్శలపై చంద్రబాబు స్పందిస్తూ.. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు, సయోధ్య కావాలి. మన మధ్య గొడవలు పెట్టడం వల్ల రెండు రాష్ట్రాల ప్రజలు నష్టపోతారు. అభివృద్ధి కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కంటే, కూర్చుని మాట్లాడుకోవడం ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో ఏపీ అడ్డుపడుతోందన్న విమర్శలకు చంద్రబాబు కాస్త గట్టిగానే సమాధానమిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు నేను వ్యతిరేకించలేదు. ఆ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయని, తెలంగాణ రైతాంగం బాగుపడుతుందని సానుకూలంగా భావించానన్నారు. గోదావరి జలాలను తెలంగాణ వాడుకుంటే నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. సముద్రంలో కలిసే నీటిని వాడుకోవడంలో తప్పులేదు. కానీ దాన్ని వివాదం చేయడం సరికాదని రేవంత్ రెడ్డికి పరోక్షంగా చురకలంటించారు.. వీడియో వైరల్నీటి పంపకాలపై జరుగుతున్న రాజకీయ పోరును ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏ రాష్ట్ర రైతులైనా మనవాళ్లే.. జల వనరులను సమర్థవంతంగా వాడుకోవడంపై దృష్టి పెట్టాలి తప్ప, రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య చిచ్చు పెట్టకూడదని చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, పొరుగు రాష్ట్రంతో స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.గోదావరి జలాలు వాడుకుంటే నేను ఏనాడూ అభ్యంతరం చెప్పలేదు.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా నీళ్లు వస్తాయని భావించా.. గంగా-కావేరి కలవాలి, దేశం మొత్తం సస్యశ్యామలం అవ్వాలన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు సయోధ్య కావాలని, 2047కి తెలుగు జాతి శక్తివంతంగా తయారవ్వాలని సీఎం చంద్రబాబు అన్నారు.

# విద్వేషం కాదు సమైఖ్యత అవసరం

- ముఖ్యమంత్రి చంద్రబాబు

**టీ మీడియా, జనవరి 5, గుంటూరు :**

గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం గోదావరి జలాల గురించి మాట్లాడారు. తెలుగువాళ్లు కలిసుంటే ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఏపీలో పలు ప్రాజెక్టులు కట్టినట్లు వివరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో తెలంగాణలో కల్వకుర్తి, ఏఎంఆర్, నెట్టెంపాడు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. భీమా ఎత్తిపోతల కూడా చంద్రబాబు హయాంలోనే పూర్తయిందని అన్నారు.

**ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదు**

గోదావరిపైనా ఉమ్మడి ఏపీలో అనేక ప్రాజెక్టులు కట్టామని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి 6 వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయన్నారు. గోదావరి నీళ్లు వాడుకుంటే నేను ఎప్పుడూ అడ్డుచెప్పలేదన్నారు. విభజన తర్వాత కాళేశ్వరం కట్టినా గోదావరిలో చాలా నీళు న్నాయని అభ్యంతరం చెప్పలేదని సీఎం తెలిపారు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదని, రాష్ట్రానికి నీళ్లు వస్తాయని అనుకున్నానని సీఎం తెలిపారు. గడచిన 40 ఏళ్లుగా 3 వేల టీఎంసీలు గోదావరి నుంచి సముద్రంలోకి పోతున్నాయన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు



పూర్తవుతుంది. కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం జరుగుతుంది. ప్రపంచంలో తక్కువ నీటి వినియోగం చేసే దేశం మన భారతదేశమే. ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా గంగా, కావేరి కలవాలి దేశంలో నీటి సమస్య పరిష్కారం కావాలి. ఏపీలో ఉండే నదులన్నీ అనుసంధానం కావాలి. తెలంగాణలో గోదావరి నీళ్లు కూడా వాడుకోవాల్సిన అవసరం ఉంటే వాడుకోవాలి. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు, సమైఖ్యత అవసరం.ః - సీఎం, చంద్రబాబు

**తెలుగువారంతా కలిసి ఉండాలన్న సీఎం**

రెండు తెలుగు రాష్ట్రాలు ఒకరినొకరు అర్థం చేసుకుని కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు వివరించారు. ఎంతోమంది త్యాగాలు చేశారని, ఇది రాజకీయ వేదిక కాదని నీటి విషయంలో, సహకారంలో తెలుగువారంతా కలిసి ఉండాలని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనల్ని గుర్తించే ఏకైక భాష తెలుగు భాష అని సీఎం కొనియాడారు.

**పోలవరం పురోగతి**

మరోవైపు రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఈ నెల 7న పోలవరం పర్యటనకు వెళ్లనున్నారు. ప్రాజెక్టు సందర్శన తో పాటు నిర్మాణ పనుల పురోగతి పైనా క్షేత్రస్థాయిలో సీఎం సమీక్షస్తారు. అదే రోజు సాయంత్రం విజయవాడలో సిద్ధార్థ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో సీఎం పాల్గొంటారు.తెలంగాణ సీఎం చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం : ఇదిలా ఉండగా మరోవైపు ఇటీవల తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ సర్కార్ తప్పుబట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపి వేశారని తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం అని తెలిపిన సంగతి తెలిసిందే. జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా నాటి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టిందని వెల్లడించింది. సీమకు రోజుకు 3 టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ పనులు చేపట్టారని, నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిన విషయాన్ని గుర్తు చేసింది.

# పీఎం కుసుమ్‌కు

## రైతులు ఆసక్తి చూపించడం లేదు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్:**



రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలురూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడంకూడాప్రజలు వెనకడుగువేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బోనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు.స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీస్కెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. సుప్రీం కోర్టులో హరీష్ రావుకు ఊరట!'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 ఎస్పి డి సిఎల్ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

# ఒట్టేసి చెబుతున్నా

## ఆస్తుల పంచాయితీ కాదు : ఎమ్మెల్సీ కవిత

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్:**



నా కొడుకులపై ఒట్టేసి చెబుతున్నా.. నాది ఆస్తుల పంచాయితీ కాదు : ఎమ్మెల్సీ కవితమా ఇంటి కులదైవం లక్ష్మ నరసింహాస్వామితోపాటు నా ఇద్దరు కొడుకులపై ఒట్టేసి చెబుతున్నాను.. నాది ఆస్తుల పంచాయితీ కాదు.. నాది ఆత్మగౌరవ పంచాయతీ అంటూ భావోద్వేగంతో.. మండలిలో ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత. చాలా మంది చాలా రకాలుగా నాపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని.. వాళ్లకు ఇదే నా సమాధానం అంటూ కన్నీళ్లతో చెప్పుకొచ్చారు కవిత.బీఆర్ఎస్ పార్టీ నుంచి రాత్రికి రాత్రి.. నాపై సస్పెన్షన్ వేటు వేశారని.. ఉరి తీసే వాళ్లకు కూడా చివరి అవకాశం ఉంటుందని.. నాకు అలాంటి అవకాశం కూడా ఇవ్వకుండా పార్టీ నుంచి బయటకు పంపించారంటూ శాసన మండలిలో కన్నీళ్లు పెట్టుకుంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ కవిత. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ తర్వాత.. పార్టీలోని కొందరు వ్యక్తులతోపాటు కాంగ్రెస్ పార్టీ సైతం తనపై ఆరోపణలు, విమర్శలు చేస్తుందని.. అలాంటి ఆరోపణలు, విమర్శలకు ఇదే సమాధానం అంటూ చెప్పుకొచ్చారు కవిత.కేసీఆర్ కుటుంబంలో ఆస్తుల కోసం గొడవలు జరుగుతున్నాయని.. అందుకే పార్టీ నుంచి బయటకు పంపించినట్లు జరుగుతున్న ప్రచారం తప్పన్నారు. మా ఇంటి కులదైవం, నా ఇద్దరు బిడ్డలపై ఒట్టేసి చెబుతున్నాను.. నా పోరాటం ఆస్తులపై కాదు.. ఆ పోరాటం ఆత్మగౌరవంపై అంటూ మండలిలో ప్రకటనతో స్పష్టత ఇచ్చారు ఎమ్మెల్సీ కవిత.20 ఏళ్లుగా తెలంగాణ కోసం కొట్లాడినా.. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడినా.. జైలుకు వెళ్లినా అయినా పార్టీలో సరైన గుర్తింపు లేదన్నారు కవిత. ఉద్యమకారుల కోసం.. బీసీల హక్కుల కోసం.. మహిళల సంక్షమం కోసం పోరాడుతున్నానని.. రాబోయే రోజుల్లోనూ ఇదే తరహాలో పోరాటం చేస్తానంటూ వివరించారు ఎమ్మెల్సీ కవిత.

## హౌస్ సర్జన్ ఆత్మహత్య

**టి మీడియా, జనవరి 5 , జోగులాంబ గద్వాల :**




సిద్ధిపేట మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని లావణ్య ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన లావణ్య, సిద్దిపేట మెడికల్ కాలేజీలో 2020 బ్యాచ్ మెడిసిన్ విద్యార్థిని కాగా, ప్రస్తుతం హౌస్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తోంది. ఆత్మహత్య ఉద్దేశంతో లావణ్య పాయిజన్ ఇంజక్షన్ తీసుకున్నట్లు సమాచారం. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ లావణ్య మృతి చెందింది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. లావణ్య మృతికి గల కారణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాలతో పాటు సహచరుల సమాచారాన్ని కూడా పోలీసులు సేకరిస్తున్నారు.మెడికల్ విద్యార్థిని మృతి ఘటనతో సిద్దిపేట మెడికల్ కాలేజీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సాధికారత, సంక్షమమే లక్ష్యం

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్ బ్యూరో :**

అసెంబ్లీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత, సంక్షమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కేటీఆర్ మాట్లాడుతుంటే సిగ్గేస్తుంది!ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ స్వయం సహాయక సంఘం సభ్యురాలిగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి



అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## క్రికెట్ దిగ్గజం సచిన్‌కు చేరువగా జో రూట్

**టి మీడియా, జనవరి 5 , క్రీడా ప్రతినిధి :**



యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ మాస్టర్ బ్యాట్స్‌మన్ జో రూట్ మరోసారి సత్తాచాటాడు. సిడ్నీలో జరుగుతున్న ఐదో టెస్టులో రూట్ అద్భుత శతకం బాదాడు. మైకేల్ నెసర్ వేసిన బంతికి రెండు పరుగులు తీసి.. సెంచరీ పూర్తి చేశాడు. ఈ సిరీస్‌లో ఇది అతడికి రెండో సెంచరీ కాగా.. టెస్టు క్రికెట్‌లో మొత్తం 41వ సెంచరీ. ఈ క్రమంలో ఆస్ట్రేలియా లెజెండ్ రికీ పాంటింగ్ సరసన నిలిచి.. ఆల్‌టైమ్ టెస్టు సెంచరీల జాబితాలో మూడో స్థానాన్ని పంచుకున్నాడు. అయ్యో పాపం.. ఇక షమీని భారత జెర్సీలో చూడలేమా?ఈ యాషెస్ సిరీస్‌లో జో రూట్‌కు ఇది రెండో సెంచరీ. అంతకుముందు బ్రిస్బేన్‌లో జరిగిన డే-నైట్ టెస్టులో అజేయంగా 138 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా గడ్డపై గత మూడు యాషెస్ పర్యటనల్లో రూట్ సెంచరీ చేయని విషయం తెలిసిందే. చివరకు ఆసీస్ గడ్డపై సెంచరీ కరువు తీర్చుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రూట్ మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. 200 మ్యాచుల్లో 51 సెంచరీలు బాదాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జాక్వస్ కలీస్ 166 మ్యాచుల్లో 45 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. 35 ఏళ్ల రూట్ త్వరలోనే కలీస్ రికార్డును బద్దలు కొట్టనున్నాడు. రూట్ ఇంకా 3-4 ఏళ్లు ఆడే అవకాశాలు ఉన్నాయి. క్రికెట్ దిగ్గజం సచిన్‌కు చేరువగా లేదా బద్దలు కొట్టే అవకాశాలు లేకపోలేదు.

# జనసేన తెలంగాణ రాష్ట్ర కమిటీలు రద్దు

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్ బ్యూరో :**



జనసేన పార్టీకి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర కమిటీలను రద్దు చేశారు.. అయితే, వాటి స్థానంలో అడ్ హాక్ కమిటీలను నియమించారు. రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోకస్ పెట్టిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేసి, కొంతమంది సభ్యులతో తాత్కాలికంగా అడ్ హాక్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ అడ్ హాక్ కమిటీలు 30 రోజుల పాటు పనిచేయనున్నాయి. ప్రతి నియోజకవర్గం, పరిధిలోని 300 వార్డుల్లో పర్యటించి కనీసం ఐదుగురు సభ్యులతో జాబితాలను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి అందజేయనున్నారు. త్వరలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేలా నూతన కమిటీలను ప్రకటించనున్నట్టు తెలిపారు. ఈ నిర్ణయం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి తీసుకున్నట్టు వెల్లడించారు. మొత్తంగా తెలంగాణలో జనసేన పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకున్నారు పార్టీ అధినేత పవన్ కల్యాణ్. ఆయన ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జనసేన కమిటీలను రద్దు చేస్తున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలో క్షేత్రస్థాయిలో పార్టీ బలం పెంచే దిశగా పునర్వ్యవస్థీకరణ అవసరమని భావించిన పవన్, కమిటీల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేసి, వాటి స్థానంలో తాత్కాలికంగా అడ్‌హాక్ కమిటీలను నియమించారు. ఈ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేయనున్నాయి. కొత్తగా నియమితులైన అడ్‌హాక్ కమిటీ సభ్యులు ప్రతి నియోజకవర్గం, అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డుల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు చురుకైన సభ్యుల జాబితాను సిద్ధం చేసి, పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురావడం వీరి ప్రధాన బాధ్యత. అడ్‌హాక్ కమిటీ నివేదికలు అందినత ర్వాత, పార్టీని మరింత పటిష్టంగా నిర్మించేలా కొత్తశాశ్వత కమిటీలను త్వరలో ప్రకటించనున్నారు. ఈ పునర్వ్య వస్థీకరణ ద్వారా తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఉత్సాహం, బలమైన సంస్థాగత నిర్మాణం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పార్టీ కేడర్‌ను మరింత చురుకుగా మార్చి, స్థానిక నాయకత్వాన్ని గుర్తించే దిశగా ఈ చర్యలు తీసుకున్నామని ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడేలా త్వరలోనే కీలక కార్యాచరణ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

- **తెలుగు దంపతులు మృతి**

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్:**




అమెరికాలో రోడ్డు ప్రమాదంలో తెలుగు దంపతులు మృతిఅమెరికాలో జరుగుతున్న వరస ఘటనలు.. తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపుతున్నాయి. ఆందోళన రేత్తిస్తున్నాయి. హైదరాబాద్ సిటీకి చెందిన తెలుగు అమ్మాయి హత్య వార్త తర్వాత.. మరో విషాద ఘటన బయటకొచ్చింది. అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న కృష్ణ కిషోర్, అతని భార్య ఆశ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. మరిన్ని కనుగొనండిస్థానిక ఈవెంట్ ట్కెట్లువార్తాపత్రిక చందాఆర్థిక సలహా సేవలుకంటెంట్ క్రియేటర్స్ గైడ్మానిక వ్యవసాయ ఉత్పత్తులుతెలుగు భాషా కోర్సులుస్థానిక వార్తా యాప్స్మార్ట్ ఫోన్ యాప్సరీలుక్రైమ్ రిపోర్టివ్ న్యూస్ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాలకొల్లుకు చెందిన కృష్ణ కిషోర్ అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఫ్యామిలీతో అక్కడే నివాసం ఉంటున్నారు. భార్య ఆశతోపాటు కుమారుడు, కుమార్తెతో కలిసి కారులో వెళుతున్న సమయంలో.. వాషింగ్టన్ సిటీలో వీరి కారుకు యాక్సిడెంట్ అయ్యింది. కృష్ణ కిషోర్, అతని భార్య ఆశ చనిపోయారు. తీవ్ర గాయాలతో కుమారుడు, కుమార్తె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారం రోజుల క్రితమే కృష్ణ కిషోర్ అతని ఫ్యామిలీ పాలకొల్లు వచ్చింది. ఇండియా నుంచి తిరిగి అమెరికా వెళుతూ.. మధ్యలో దుబాయ్ లో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. దుబాయ్ లో కొత్త ఏడాది సెలబ్రేషన్స్ తర్వాత.. అక్కడి నుంచి అమెరికా వెళ్లారు. ఇండియా నుంచి తిరిగి అమెరికా వెళ్లిన వారం రోజుల్లోనే ఈ ఘటన జరగటంతో.. పాలకొల్లులోని వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లల్లో విషాదం నెలకొంది.

# అతిత్వరలో మావోయిస్టు రహిత రాష్ట్రం

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రాన్ని అతి త్వరలోనే మావోయిస్టు రహిత రాష్ట్రంగా ప్రకటించేందుకు రాష్ట్ర పోలీస్ యంత్రాంగం వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన కేవలం 17 మంది కీలక మావోయిస్టు నేతలు మాత్రమే మిగిలి ఉన్నారని, వారు కూడా లొంగిపోతే రాష్ట్రం పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుతుందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ పోలీసులు సిద్ధం చేసిన నివేదిక ప్రకారం, అండర్ గ్రౌండ్‌లో ఉన్న ఈ 17 మంది నేతలపై ప్రభుత్వం భారీగా రివార్డులను ప్రకటించింది. వీరిపై మొత్తం కలిపి 2 కోట్ల 25 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు సమాచారం. ఈ జాబితాలో ఐదుగురు మహిళా మావోయిస్టులు కూడా ఉండటం గమనార్హం.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, జనవరి 5 ,పెబ్బేరు :**



సోమవారంపెబ్బేరు మండలం వై శాఖాపురం గ్రామానికి చెందిన పగడాల భరత్ మూడు నెలల క్రితం రోడ్డు యాక్సిడెంట్లో చనిపోయాడు శ్రీ రాఘవేంద్ర విద్యాలయం పెబ్బేరులో తన తోటి చదువుకున్న 2011-2012 పదవ తరగతి పాఠశాల బాల్య మిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో 1.06.500/ రూపాయలను సేకరించారు. ఆ నగదును ఆదివారం ఇంటి వద్ద మృతుడు భరత్ భార్య కూతురికి అందజేశారు చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని కన్నీటి పర్వతమయ్యారు భవిష్యత్తులో కూడా వారి పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా మేము సిద్ధంగా ఉన్నామని ఆ కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు ఆ కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో మిత్ర బృందం పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రారంభమైన శివదీక్షలు

**టి మీడియా, జనవరి 5 ,వేములవాడ :**



తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు అధ్వర్యంలో దాదాపు 300 మంది శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివ మాల ధారణ వేశారు. ప్రతి ఏడాది శివరాత్రికి 41 రోజుల ముందు శివుడి మాలధారణ చేసి.. మహాశివరాత్రి పర్వదినం రోజున లింగోద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. దాదాపు 35 సంవత్సరాల నుంచి ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి.. సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష. లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు కొలుస్తారు. శ్రీశైలంలో మొదలైన శివదీక్షలు.. వేములవాడ వరకు విస్తరించాయి .ప్రతి రోజు సూర్యోదయం, మధ్యాహ్నం, సాయంత్రం కఠిన నియామాలతో శివుడిని పూజిస్తూ భక్తులు కఠిక నేలపై నిద్రిస్తారు. వీటిలో శివ దీక్షలు మహామండలం 108 రోజు, మండల దీక్ష 41 రోజులు, అర్ధమండల దీక్ష 21 రోజులు ధరిస్తారు. శివమాల ధరించే స్వాములు తప్పని సరిగా శివుడికి అభిషేకం చేసిన తర్వాతనే.. లింగం ధరించిన స్వాములు మాలలు వేస్తారు. చందన వర్ణం వస్త్రాలను ధరించి.. నుదుట విభూతి, కుంకుమ చందనం, మెడలో రుద్రక్షమాల ధరిస్తారు. దీక్ష సమయంలో కఠిన నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని ఆర్చకులు తెలిపారు.



# అమెరికాలో తెలుగు యువతి హత్య

- **మాజీ ప్రియుడే కాలయముడు**

**టి మీడియా, జనవరి 5 , ఢిల్లీ బ్యూరో :**

ఆమెను చంపేసి.. తన అపార్ట్‌మెంట్‌లోనే మృతదేహం వదిలేసి.. భారత్‌కి పారిపోయి వచ్చిన మాజీ బాయ్‌ఫ్రెండ్అమెరికాలోని మేరీల్యాండ్‌లో ఉన్న వెడా హెల్త్‌లో.. డేటా అండ్ స్ట్రాటజీ ఎనలిస్ట్‌గా పని చేస్తున్న నికితా రావు (27)అయితే.. నికితా కనిపించట్లేదని, డిసెంబర్ 31న ఎల్లికాట్ సిటీలో చూశానని పోలీసులకి అర్జున్ వర్మ(26) ఫిర్యాదుఈ నెల 2న అర్జున్ ఫిర్యాదు చేయగా.. 3న నికితా మృతదేహాన్ని అతని అపార్ట్‌మెంట్‌లోనే కనుగొన్న పోలీసులుఅదే రోజు అర్జున్ ఇండియా పారిపోవడంతో.. అతడే నికితాను హత్య చేసి ఉంటాడని అనుమానిస్తున్న పోలీసులుభారత్‌కు పరారైన అర్జున్‌ని అరెస్టు చేయడం కోసం.. ఫెడరల్ పోలీసుల సహాయం కోరిన స్థానిక పోలీసులు

# చిరు మూవీతో.. కొత్త వివాదం

- **చిక్కుకున్న నయనతార**

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్ బ్యూరో :**



చిరు మూవీతో.. కొత్త వివాదంలో చిక్కుకున్న నయనతార ప్రస్తుతం ఓటీటీల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గుతున్న తరుణంలో, సినిమాను జనాల్లోకి తీసుళ్లడానికి చిత్రబృందాలు ప్రమోషన్ల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే, స్టార్ హీరోయిన్ నయనతార మాత్రం దశాబ్ద కాలంగా ఏ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొనకుండా 'నో ప్రమోషన్ల పాలసీని పాటిస్తూ వస్తున్నారు. కానీ తాజాగా, మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా కోసం ఆమె ఈ నిబంధనను పక్కన పెట్టడం ఇప్పుడు కోలీవుడ్‌లో పెను సంచలనంగా మారింది. ఈ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి తో కలిసి ఆమె ప్రమోషనల్ వీడియోలో సరదాగా కనిపించడమే కాకుండా, స్వయంగా ప్రమోషన్ల గురించి అడగడం తమిళ సినీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ హీట్ పెంచిన దేవిశ్రీనయనతార తీసుకున్న ఈ నిర్ణయం తమిళ ప్రేక్షకులకు మరియు నిర్మాతలకు అస్సలు నచ్చడం లేదు. కోలీవుడ్‌లో ఎంతటి అగ్ర హీరోలతో నటించినా, కనీసం తన సొంత లేడీ ఓరియెంటెడ్ సినిమాల విడుదలప్పుడు కూడా కనిపించని నయన్, తెలుగు సినిమా కోసం ఇలా ముందుకు రావడంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "తమిళ సినిమాలంటే మీకు తక్కాలి చట్నీ (టమాటా పచ్చడి) లాగా చులకనగా కనిపిస్తున్నాయా?" అంటూ నెటిజన్లు ఘాటుగా ట్రోల్ చేస్తున్నారు. తమ సినిమాల ప్రమోషన్లకు రాకుండా కోలీవుడ్ నిర్మాతలను ఇబ్బంది పెడుతున్న నయనతార, టాలీవుడ్ విషయంలో పక్షపాతంగా వ్యవహరిస్తోందని అక్కడి సినీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి



# జగిత్యాల జిల్లాలో బెల్ట్ షాపుల రగడ

**టీ మీడియా,జనవరి 5,ఎండపల్లి**

మండలం అంబారీపేట గ్రామ పంచాయతీ తీర్మానంపై కిరాణ షాపులనిర్వాహకులఆగ్రహం.జగిత్యాల:జిల్లా పరిధిలోని ఎండపల్లిమండలం,అంబారీపేట గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధిస్తూ గ్రామ పంచాయతీ చేసిన తీర్మానం తీవ్ర వివాదానికి దారితీసింది.గ్రామ పాలకవర్గం,కిరాణా షాపుల నిర్వాహకుల మధ్య ఈ అంశంపై వాగ్వాదంచోటుచేసుకోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.గత కొంతకాలంగా గ్రామంలోని కొన్ని కిరాణా షాపుల్లో అక్రమంగా మద్యం విక్రయాలు బెల్ట్ షాపులు యథేచ్ఛగాకొనసాగుతున్నాయి. దీని కారణంగా గ్రామంలోశాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని భావించిన పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుంది. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దర్శనాల నరేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం బెల్ట్ షాపులను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చేలా అధికారికంగా తీర్మానం చేశారు.అయితే,ఈ నిర్ణయం పట్ల కిరాణా షాపుల నిర్వాహకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో, గ్రామ పంచాయతీకార్యాలయంలో పాలకవర్గం సోమవారం అత్యవసర సమావేశంనిర్వహించింది. ఈ సమావేశంలో బెల్ట్ షాపులనిషేధనిబంధనలపై పాలకవర్గానికి,షాపుల యజమానుల మధ్య తీవ్ర వాగ్వాదంజరిగిపంచాయతీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామ అభివృద్ధి, శాంతిభద్రతల కోసం బెల్ట్ షాపులను నిషేధించామని పాలకవర్గం చెబుతుండగా, తమ జీవనోపాధి దెబ్బతింటుందని షాపుల యజమానులు ఆందోళన వ్యక్తం చేసారు. గ్రామంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారూ.

# ఆలన్న ఉద్యోగ యాప్

- **యువతను కోరిన మాజీ ఎమ్మెల్యే**

**టీ మీడియా, జనవరి 5 ,దేవరకద్ర:**




దేవరకద్ర నియోజకవర్గంలోని యువతపై అపారమైన ప్రేమతో రాజకీయాలకు అతీతంగా లక్షల రూపాయల సొంత ఖర్చులతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆలన్న యువ ఉద్యోగ యాప్ ను 2023 ఆగస్టులో ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా 2023 ఆగస్టు నుండి ఇప్పటి వరకు మన నియోజకవర్గంలో కొన్ని వేల మంది విద్యార్థులు మన యాప్ ను ఉపయోగించుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. ఈ యాప్ ను ఉపయోగించుకుని వందలమంది ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో ఉద్యోగాలు సాధించారని ఇంకా కొత్తగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే దేవరకద్ర నియోజకవర్గ నిరుద్యోగ యువత ఈ క్రింద ఇచ్చిన లింక్ ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మొబైల్ యాప్ ద్వారా ఉచిత కోచింగ్ అందిస్తున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ / డిప్లొమా / ఐటిఐ, ఏదైన డిగ్రీ , ఏదైన పీజీ చేసిన విద్యార్థులందరూ మన ఉచిత కోచింగ్ లో జాయిన్ అవ్వడానికి అర్హులు. మన ఉచిత కోచింగ్ యాప్ లో కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వ పోటీ పోటీ పరీక్షల సిలబస్ ప్రకారం వీడియోలు ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలకు, ఉద్యోగుల ప్రమోషన్ పరీక్షలకు మరియు వివిధ విద్యా పోటీ పరీక్షలకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. మన ఉచిత కోచింగ్ యాప్ లో జాయిన్ అవ్వడానికి ఈ క్రింద అడిగిన విధముగా మీ పూర్తి వివరాలు నమోదు చేసుకోగలరు.



# రామలింగేశ్వర గుడికి విరాళం

**టీ మీడియా ,జనవరి 5 ,పెబ్బేరు :**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న స్పటిక రామలింగేశ్వర స్వామి గుడిలోఅన్న ప్రసాద దాత గోనెల వెంకటేష్ గురు స్వామి ఒక లక్ష రూపాయలు విరాళం రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు ఈరోజు శివ మండల దీక్ష చివరి రోజు కావున 35 మంది మాలాధారణ వేయడం జరిగింది మొత్తం 115 మంది శివ స్వాములు మాలాధారణ చేయడం జరిగింది దేవాలయంలో ఈరోజు అభిషేకాలు భజనలతో మారు మోగాయి అదేవిధంగా శివ స్వాములకు మండల దీక్ష అయిపోయేంతవరకు స్వాములకు అన్నదాత బజ్జీల వెంకటేష్ గురుస్వామిగా ఉన్నారు విరాళం గుడి కమిటీకి అందజేశారు ఆ పార్వతీ పరమేశ్వర ఆశీస్సులు వీరి కుటుంబానికి ఉండాలని మనసారా కోరుతు తెలంగాణలోనే రెండోవ స్పటిక లింగంతో పెబ్బేరులో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం కావున గుడి నిర్మాణంలో ఉంది విరాళం ఇచ్చేవారు గుడి అకౌంట్ కు వేయగలరు..Account no 50200107233605
IFSC :- HDFC 0002095
BANK:HDFCకి వేయగలరనీ మనవి

# అక్రమ లిక్కర్ రహిత కోసం ప్రత్యేక తనిఖీలు

- **ఎస్సై లింగంపల్లి భూమేష్**

**టీ మీడియా, జనవరి 5, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గుడుంబా,లిక్కర్ విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ముగ్గురు వ్యక్తులను గుర్తించి మందమరి తహశీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు సోమవారం హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినమైన నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా అక్రమ గుడుంబా తయారీ సమాచారం తెలిస్తే పోలీసులకు సహకరించాలని కోరారు. ఆర్కెపి ఎస్సై లింగంపల్లి భూమేష్ ఫోన్ నెంబర్: 8712656572.



# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**టీ మీడియా, జనవరి 5, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని గణేష్ ఆలయం నుండి అయ్యప్ప స్వాములు ఇరుముళ్ళు ధరించి సోమవారం అయ్యప్పను దర్శించడానికి శబరిమలయాత్రకు బయలుదేరినారు. ఆర్కేపి ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు పండ్లు, ఫలహారాలు వాటర్ బాటిల్స్ అందజేసి, అనంతరం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరలుగా రామకృష్ణాపూర్ పట్టణంలో కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం అనే భేదం లేకుండా అయ్యప్ప స్వాములకు బిక్ష పెడుతూ వారి మత విశ్వాసాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అందరూ,పట్టణ కాంగ్రెస్ నాయకులు,గురుస్వామి కృష్ణమూర్తి,అయ్యప్ప స్వాములు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓఎన్జీసీ డ్రిల్ సైట్‌లో గ్యాస్ లీక్

- ఎగసిపడుతున్న మంటలు

**టీ మీడియా, జనవరి 5, అంబేడ్కర్ కోనసీమ :**

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసు మండలం ఓఎన్జీసి వర్క్ ఓవర్ రిగ్ సైట్‌లో గ్యాస్ లీకైంది. సుమారు సుమారు 100 అడుగులకు పైగా మంటలు ఎగసిపడుతున్నాయి మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో ఇక్కడ గ్యాస్ లీక్ అయింది. స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీస్కుళ్లారు. వారు ఓఎన్జీసీ అధికారులకు తెలియజేశారు. ఓఎన్జీసి అధికారులు అక్కడకు చేరుకుని గ్యాస్ లీకేజిని అరికడతారని తహసీల్దారు శ్రీనివాసరావు వెల్లడించారు.రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సంఘటనతో కోనసీమ ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఘటనాస్థలంలో పరిస్థితులను కలెక్టర్ హరీష్? మాథూర్?, ఎమ్మెల్యే దేవవరప్రసాద్?, కలెక్టర్? మహేష్?, ఎస్పీ రాహుల్ మీనా, అధికారులు ఇక్కడ ఉండి పరిస్థితిని సమీక్షస్తున్నారు. చుట్టుపక్కల 5 కి.మీ పరిధిలోని ప్రజలను అధికారులు ఖాళీ చేయించారు. మంటల ధాటికి సుమారు 500 కొబ్బరి చెట్లు కాలిపోయాయి.ఓఎన్జీసీలో బ్లో అవుట్?కు సంబంధించి మంటలు ఎగసిపడుతున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి నియంత్రణ చేపట్టలేదు. రేపు మంటలను ఆపే చర్యలు చేపడతారని చెబుతున్నారు. ప్రధానంగా అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. చుట్టుపక్కల వందలాది కొబ్బరి చెట్లు బుగ్గి పాలయ్యాయి. ఆ సమయంలో రిగ్గు వద్ద ఉన్న ఓఎన్జీసి సిబ్బంది పరుగులు తీశారు. వరి చేలు దెబ్బతింటున్నాయి. ఇరుసుమండ గ్రామాన్ని అధికారులు ఖాళీ చేయించారు. సంఘటన జరిగిన సమయంలో సమీపంలో ఉన్న వ్యవసాయ కూలీలు హడలిపోయి పరుగులు తీశారు. స్థానికంగా ఉన్న వంట కాలువ నుంచి నీరు తీసుకుని ఫైర్ ఇంజన్ల ద్వారా ఫైర్ ఫైటింగ్ సిబ్బంది మంటలను అదుపులో తెస్తారని అంటున్నారు. ఏమైనా ఈ సంఘటన కోనసీమ వాసులను తీవ్ర కలవరాన్ని గురి చేసింది.



**మరో 24 గంటలు**

మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది, ఓఎన్‌జీసీ ఫైర్ ఫైటింగ్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారని కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. మంటలు అదుపులోకి వస్తాయో లేదో తెలియాలంటే 24 గంటలు ఆగాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని చెప్పారు. అధికారులు, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓఎన్‌జీసీకి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.

మోరీ-5 ఆయిల్ వెల్‌కు, గెయిల్ పైప్‌లైన్‌కు సంబంధం లేదని చెప్పారు. మోరీ-5 అనేది ప్రత్యేకమైన బావి. మోరీ-5లో ఎంత సహజ వాయువు ఉందో అంచనా వేస్తున్నారు. మోరీ-5లో 20 నుంచి 40 క్యూబిక్ మీటర్ల నిల్వలు ఉండవచ్చని అంచనా. పరిసర గ్రామాల పాఠశాలల్లోని విద్యార్థులను ఖాళీ చేయించామన్నారు.

**గ్యాస్ లీక్‌పై సీఎం చంద్రబాబు ఆరా**

ఓఎన్జీసీ మోరీ -5 వెల్‌లో మంటలు చెలరేగిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మంత్రులు అచ్చెన్నాయుడు, సుభాష్, అధికారులతో సీఎం మాట్లాడారు. గ్యాస్ లీక్‌పై స్థానిక అధికారులతో మాట్లాడినట్లు సీఎంకు మంత్రులు తెలిపారు. మంత్రులకు చెప్పారు. సహాయ చర్యలు ముమ్మరం చేయాలని చెప్పామని మంత్రులు సీఎం దృష్టికి తీసుళ్లారు. గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సీఎం ఆదేశించారు.

ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించాలని సీఎం చెప్పారు. మంటలను అదుపు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజలకు మాస్కులు పంపిణీ**

రాజోలు నియోజఅర్గంలోని మలికిపురం మండలంలో ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్ నుంచి లీకైన గ్యాస్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి ఫోన్?లో మాట్లాడి వివఅబశ్రీశ్రీరాలు అడిగి తెలుసుకున్నఅబశ్రీశ్రీరు.స్థానికులకు సురక్షత ప్రాంతాలకు ప్రజలను తరలించాలని మంత్రి స్పష్టం చేశారు. తక్షణమే ఓఎన్‌జీసీ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి సాంకేతిక నిపుణులఅబశ్రీశ్రీచే మంటలను అదుపులోకి తెచ్చేలా చూడాలఅబశ్రీశ్రీని అన్నారు. స్థానికులు గ్యాస్? పీల్చఅబశ్రీశ్రీకుండా జాగ్రఅబశ్రీశ్రీత్తఅబశ్రీశ్రీలు తీసుకోవాలఅబశ్రీశ్రీని, మాస్కులు పంపిణీ చేయాలని అధికారులఅబశ్రీశ్రీకు సూచించారు.

**విస్తరించే అవకాశం లేదు**

మంటలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకుంటారని హెచ్‌పీసీఎల్ మాజీ డైరెక్టర్ ఎన్‌వీ చౌదరి తెలిపారు. గ్యాస్ ఎక్కణ్నుంచి వస్తుందో చూసి ఆపేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రమాదాలకు చాలా కారణాలు ఉంటాయని అన్నారు. గ్యాస్ ఎంత ఉంది ప్రెజర్ ఎంత ఉందనే దానిపై అంచనాకు వస్తారు. గ్యాస్ వెల్ ఎలా స్పందిస్తుందో అంచనా వేయడం కష్టమని పేర్కొన్నారు. ఘటనాస్థలం చూశాక ఏం చేయాలో ఓఎన్‌జీసీ నిపుణులు అంచనాకు వస్తారని చెప్పారు. గ్యాస్, మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు విస్తరించే అవకాశం లేదని చెప్పారు.



## ఎస్సీ రెండు వార్డులు కేటాయించాలి

**టీమిడియా, జనవరి 5 ,ఆత్మకూరు :**

ఆత్మకూరు మున్సిపాలిటీ ఉ ఎస్సీ రిజర్వేషన్లు రెండు స్థానాల కేటాయింపు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న సాధారణ పౌరునిగా / ఎస్సీ సంఘం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు రానున్న మున్సిపల్ ఎన్నికలు / పాలన ప్రక్రియలలో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎస్సీ రిజర్వేషన్లు స్థానాల కేటాయింపు జరిగిన విధానంపై ప్రజల్లో అనేక సందేహాలు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ నిబంధనలు, జనాభా నిష్పత్తి 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం 2300 ఎస్సీ జనాభా కలిగి ఉన్నది కావున రాజ్యాంగపరమైన రిజర్వేషన్ విధానాలను అనుసరించి ఎస్సీ వర్గాలకు న్యాయమైన ప్రతినిధిత్వం కల్పించాల్సిన అవసరం ఉందని, అయితే ప్రస్తుతం కేటాయించిన స్థానాలు ఎస్సీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా లేవని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎస్సీ రిజర్వేషన్లు స్థానాల కేటాయింపు వివరాలను పునఃపరిశీలించవలసిందిగా, సంబంధిత మార్గదర్శకాలు జనాభా గణాంకాలను ఆధారంగా తీసుకుని న్యాయసమ్మతమైన నిర్ణయం తీసుకోవలసిందిగా,ఎస్సీ వర్గాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాము. ఈ విషయంలో మీరు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, విజయ్ మాదిగ,దళిత జిల్లా నాయకులు డి ఆర్ కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల ఉపాధ్యక్షులు మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## హెల్మెట్ ధరించిన వాహనదారులకు సన్మానం

**టీ మీడియా జనవరి 05, టేక్మాల్ ప్రతినిధి:**

ఈరోజు టేక్మాల్ మండలంలోని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. సోమవారం రహదారిపై హెల్మెట్ ధరించి నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను శాలువాలతో సన్మానించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు అలాగే మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని సూచించారు వాహనాలకు సరైన పత్రాలు కంపల్సరీ ఉండాలని తెలియజేశారు రోడ్డు భద్రత విషయాల్లో అందరూ జాగ్రత్తగా ఉండాలి తెలియజేశారు టేక్మాల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీ పంపిణీ

**టీ మీడియా, జనవరి 5 ,ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్ ఛాట్లు అందజేస్తూ వారికి కావాల్సిన నోట్ పుస్తకాలు ఎగ్జామ్ ప్యాడ్స్ పలకలు కంపాస్ బాక్సను స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు క్రీడలను నిర్వహిస్తూ క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులకు వారికి కావాల్సిన సామాగ్రిని అందజేయడం జరుగుతుంది ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే విధంగా పాఠాలను నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యతోనే ప్రపంచాన్ని జయించవచ్చు అని విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని క్రమశిక్షణగా ప్రతి ఒక్కరు మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకొని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని మీ తల్లిదండ్రులు కంటున్న కలలు సహకారం చేయాలని మీరు డాక్టర్లుగా ఇంజనీర్లుగా సైంటిస్టులుగా ఎదిగి దేశంకు సేవలందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు జోష్న సి ఆర్ పి స్వామి, గోపాల్ కురుమన్న, మహమూద్ తదితరులు పాల్గొన్నాం

## కోలాహలంగా ప్రణయ కలహోత్సవం

- శాస్త్రోక్తంగా నిర్వహించామన్న టీటీడీ

**టీ మీడియా, జనవరి 5,తిరుమల :**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం ప్రణయ కలహోత్సవం కనువిందు చేసింది. ఏటా వైకుంఠ ఏకాదశి తర్వాత ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సాయంత్రం నాలుగు గంటలకు మలయప్ప స్వామివారు పల్లకీలో పుష్కరిణి వద్దకు రాగా, అమ్మవార్లు వేర్వేరు పల్లకీలపై వచ్చి ఎదురుగా నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జీయంగార్లు పూల బంతులను వేటకు వెళ్లి వచ్చిన స్వామివారి వైపు మూడు సార్లు విసిరారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమీ తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడ్డారు.

**నిందాస్తుతి శైలిలో అర్చకుల పారాయణం**

అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీనమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్యప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేశారు. పెద్దజీయర్, చిన్నజీయర్, తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పారుపత్తేదారు హిమంతగిరి, పోటు ఏఈవో మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

**ఆసక్తి కరమైన సన్నివేశాలు**



ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు బంగారు పల్లకీలపై వేర్వేరుగా వైభవోత్సవ మండపం నుంచి ఊరేగింపుగా బయలుదేరి శ్రీ వరాహస్వామి ఆలయం వద్ద ఒకరికొకరు ఎదురవుతారు. ఇక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల తరఫున వేర్వేరుగా ఆళ్వార్ దివ్యప్రబంధంలోని పాశురాలను స్తుతించారు. ఆ తరువాత అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేసిన అనంతరం ఒకరిపై ఒకరు పూలఅబశ్రీశ్రీ బంతులను విసరడం, స్వామివారు పుష్పఘాతం నుంచి తప్పించుకోవడం వంటి ఆసక్తి కరమైన సన్నివేశాలతో ఈ ప్రణయ కలహోత్సవం నిర్వహించారు.

**మెరుగైన సేవలు**

ఇదిలా ఉండగా మరోవైపు తిరుమల శ్రీవారి సన్నిధిలో పెరిగిన వసతులు, ఉత్తమ నిర్వహణ పద్ధతుల వల్ల భక్తులకు దర్శన భాగ్యం గతంలో కంటే మెరుగ్గా లభిస్తోంది. అంతకుముందు ఏడాదితో పోల్చితే 2025లో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య, లడ్డూల విక్రయం, ఇతరత్రా సేవలన్నింటిలోనూ మెరుగుదల నమోదైంది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టే క్రమంలో తిరుమల నుంచే ప్రక్షళన ప్రారంభించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి గతంలోనే కొత్తగా పలు ప్రణాళికలు రచించి, అమలు చేసింది. స్వామివారి దర్శన విధానాల్లో మార్పులు చేసి, వీఐపీ బ్రేక్ సమయాన్ని సవరించడం ద్వారా సామాన్యులకు ప్రాధాన్యం దక్కుతోందని తెలిపిన విషయం విదితమే.

**2026లోనూ పలు సంస్కరణల అమలు**

గతంలో సర్వదర్శనం క్యూలైన్‌లో సకాలంలో అన్నప్రసాదాలు అందక ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం, తిరుమలలోని ఇతర అన్నప్రసాద కేంద్రాల ద్వారా నాణ్యమైన ఆహారం సరఫరా చేస్తున్నారు. గతంలో లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి వాడారన్న అభియోగాలు వచ్చిన నేపథ్యంలో ప్రసాదం నాణ్యతపై దేవస్థానం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇక వసతి పరంగా కొత్తగా వేంకటాద్రి నిలయం (పీఏసీ-5) అందుబాటులోకి రావడంతో పెద్దఎత్తున భక్తులు ఇక్కడ సేద తీరుతున్నారు. 2026లోనూ పలు సంస్కరణల అమలు దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులు వేస్తోంది. రిలయన్స్ సహకారంతో రూ.100 కోట్లు వెచ్చించి ఏఐ ఇంటిగ్రేటెడ్ అన్నప్రసాద కేంద్రాన్ని నిర్మించనున్నట్లు గతంలోనే తెలిపింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

- సుప్రీం కోర్టులో హరీష్ రావుకు ఊరట

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్ బ్యూరో :**





ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది, హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది, దీనితో పాటు పోలీసు అధికారి రాధా కిషన్‌రావుకు కూడా ఉపశమనం లభించింది. ఈ కేసులో హరీష్ రావుతో పాటు రాధా కిషన్ రావుకు సంబంధించిన వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కోలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది, తద్వారా తెలంగాణ ప్రభుత్వం పిటిషన్‌ను కొట్టివేసి, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించింది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసి, హరీష్ రావుకు ఉపశమనం కల్పించింది. రాధా కిషన్ రావుకు ఉపశమనం ఈ కేసులో హరీష్ రావుతో పాటు పోలీసు అధికారి రాధా కిషన్ రావుకు కూడా ఉపశమనం లభించింది.

**హైకోర్టు ఉత్తర్వుల సమర్థన**

హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత హరీష్ రావుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కొట్టివేసింది.

## భక్తులకు ఉత్తమ సేవలందించాలి

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.సోలోమన్

**టీమీడియా,జనవరి5,హనుమకొండ :**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఈనెల 25 నుంచి 31 వరకు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షతమైన రవాణా సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.సోలోమన్ అన్నారు. జాతర విధులకు నియమించబడే డ్రైవర్లు, కండక్టర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లను ఆయన ఆదేశించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో సోమవారం వరంగల్‌లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ జోన్ ఈడీ సోలోమన్,





రీజనల్ మేనేజర్ దర్శనం విజయభాను ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్రంలోని అన్ని డిపోలకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లకు ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై కీలక దిశానిర్దేశం చేశారు.మేడారం జాతర సందర్భంగా భారీగా ప్రయాణికుల రద్దీ రానున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలోని అన్ని డిపోల సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్లు సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా, క్రమశిక్షణతో వ్యవహరించేలా అవగాహన కల్పించాలన్నారు. మద్యం సేవించి విధులకు హాజరవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి అనుచిత ప్రవర్తనలకు చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలియజేయాలన్నారు.ట్రాఫిక్ జామ్‌లు కాకుండా ఉండేందుకు, జిల్లా యంత్రాంగం, ట్రాఫిక్ పోలీస్ ఇతర శాఖలతో సమన్వయం కొనసాగించాలన్నారు. వీధుల్లో వాహనాలు నిలిచిపోవడం, ప్రమాదాలు లేదా ఇతర అసాధారణ సంఘటనలు జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. మేడారం జాతర విధుల్లో పాల్గొనే సిబ్బందిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్లు పి.మహేష్, కేశరాజు భానుకిరణ్, డిపో మేనేజర్లు పి.అర్పిత, రవిచంద్ర పాల్గొన్నారు

## సాహితీ ఇన్‌ఫ్రా స్కాంపై ఛార్జ్‌షీట్

- తక్కువ ధరకే ప్లాట్లు ఇస్తామంటూ బురిడీ

**టి మీడియా, జనవరి 5 ,హైదరాబాద్:**





త క్కువ ధరకే ప్లాట్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను బురిడీ కొట్టించిన సాహితీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ కేసులో సిసిఎస్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ స్కామ్ విలువ ఏకంగా రూ. 3,000 కోట్లు ఉంటుందని పోలీసులు నిర్ధారించారు. ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం గమనార్హం.సాహితీ ఇన్‌ఫ్రా అధినేత లక్ష్మనారాయణ ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో భారీగా నిధులు వసూలు చేశారు. తక్కువ ధరకే ప్లాట్లు , ఫ్లాట్లు ఇస్తామంటూ నమ్మబలికి వేల మంది బాధితుల నుండి డబ్బులు వసూలు చేశారు. అయితే, వసూలు చేసిన ఈ మొత్తాన్ని ప్రాజెక్టుల కోసం వాడకుండా, తన సొంత ప్రయోజనాల కోసం మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ స్కామ్‌లో భాగంగా మొత్తం 64 కేసులు నమోదు కాగా, పోలీసులు అన్నింటిపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని 'శర్వాణి ఎలైట్ల ప్రాజెక్టుకు సంబంధించి 17 కేసులు నమోదయ్యాయి. ఈ 17 కేసులకు సంబంధించి పోలీసులు తాజాగా ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఒక్క శర్వాణి ఎలైట్ పేరుతోనే బాధితుల నుండి రూ. 500 కోట్ల పైచిలుకు వసూలు చేసినట్లు సిసిఎస్ పోలీసులు తమ దర్యాప్తులో తేల్చారు.ఈ భారీ స్కామ్‌లో కేవలం లక్ష్మనారాయణ మాత్రమే కాకుండా, అతనికి సహకరించిన మొత్తం 13 మందిని పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరిపై వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేస్తూ ఛార్జ్ షీట్ రూపొందించారు. వేల మంది బాధితులు తమ కష్టార్జితం తిరిగి వస్తుందని నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్న తరుణంలో, పోలీసుల ఈ చర్య బాధితుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు. సాహితీ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా పక్కా ఆధారాలతో కోర్టు ముందు హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

**టీమీడియా,జనవరి5,ఎండపల్లి:**

ఎన్నికల కోడ్ ముగియడంతో నిలిచిపోయిన ఇందిరమ్మ చీరలపంపిణీకార్యక్రమాన్ని సానబండ గ్రామ పంచాయతీ సోమవారం ప్రారంభించింది.మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేసే లక్ష్యంతో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాధం భాస్కర్, ఉప సర్పంచ్ కడారి రజిత తమ చేతుల మీదుగా అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ,ఎన్నికల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ,అర్హులైన ప్రతి ఒక్కరికి పంపిణీని చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజితతో పాటు,వార్డు సభ్యులుగాధంశంకరయ్య,గాధం శ్రావణ్,పాక సతయ్య,సి ఏ రమ,గ్రామ కార్యదర్శి మారుతీ తదితరులు మహిళలు పాల్గొన్నారు.